## క్లుప్తంగా

### ఘనంగా రామాలయ ప్రతిష్ఠోత్సవం



పూజలందుకుంటున్న సీతారామ లక్ష్మణులు

బొండపల్లి: మండలంలోని మరువాడ గ్రామంలో రామాలయ ప్రతిష్ఠోత్సవాలను రెండో రోజు ఆదివారం ఘనంగా నిర్వహించారు. వేదపండితుల ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు హోమాలు చేసి, సీతారామ,లక్ష్మణ సమేత ఆంజనేయ స్వామి విగ్రహాలను ఆలయంలో ప్రతిష్ఠించారు. గ్రామస్తులతో పాటు చుట్టు పక్క గ్రామాల భక్తులు పెద్దసంఖ్యలో పాల్గొని పూజలు చేశారు. ఈసందర్భంగా ఏర్పాటు చేసిన కొవ్వాడపేట గ్రామానికి చెందిన చిన్నారుల సాంస్కృతిక నృత్య ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి.

### విద్యాసామగ్రి పంపిణీ



విద్యార్థులకు విద్యాసామగ్రిని అందజేస్తున్న సహాయ స్ఫూర్తి ఫౌండేషన్ సభ్యులు

దత్తిరాజేరు: మండలంలోని ఇంగిలాపల్లి ప్రాథమిక పాఠశాలలో 23 మంది విద్యార్థులకు సహాయ స్ఫూర్తి ఫౌండేషన్ అధ్యక్షుడు సాయి కుమార్ ఆదివారం విద్యా సామగ్రి పంపిణీ చేశారు. విద్యార్థు లకు నోట్ పుస్తకాలతో పాటు పెన్నులు, పెన్సిళ్లు, వాటర్ బాటిళ్లు, తదితర సామగ్రిని అందజేశారు. హెచ్‌ఎం లక్ష్మీప్రసన్న పాల్గొన్నారు.

### ఆర్థిక సహాయం



మృతుడు త్రినాథ్ భార్యకు నగదు అందజేస్తున్న పూర్వ విద్యార్థులు

లక్కవరపుకోట: స్థానిక ఉన్నత పాఠశాలలో 1996–97 బ్యాచ్‌కు చెందిన పదోతరగతి పూర్వ విద్యార్థులు తమతో కలిసి చదువుకుని, ఇటీవల మృతి చెందిన పోతలవానిపాలెం గ్రామానికి చెందిన పోతల త్రినాథ్ కుటుంబానికి అండగా నిలిచారు. మృతుడు కుటుంబానికి పూర్వ విద్యార్థులు అంతా కలిసి రూ.50 వేల నగదును ఆదివారం అందజేశా రు. పూర్వ విద్యార్థులు బండ గోవింద, దొడ్డి జగదీష్, గుమ్మ డి సత్యనారాయణ, బోజంకి సూర్య నారాయణ, తదితరులు మృతుడు త్రినాథ్ నివాసానికి వెళ్లి ఆయన చిత్రప టానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యుల ను ఓదార్చారు. బాధిత కుటుంబానికి భవిష్యత్‌లోనూ అండగా ఉం టామని భరోసా కల్పించారు.

### ఇంటర్మీడియట్ ప్రవేశాలకు దరఖాస్తులాహ్వానం

వేపాడ: బక్కునాయుడుపేట మోడల్ స్కూల్‌లో 2024–25 విద్యా సంవత్సరంలో ఇంటర్మీడియట్ ప్రథమ సంవత్సరంలో ప్రవేశాలకు దరఖాస్తులు స్వీకరిస్తున్నట్లు ప్రిన్సిపాల్ రావాడ ఈశ్వరరావు ఆదివారం ఓ ప్రకటనలో తెలిపారు. ప్రభుత్వ, ప్రభుత్వ గుర్తింపు పొందిన పాఠశాలల్లో పదోతరగతి చదువుకుని, పబ్లిక్ పరీక్షలకు హాజరవుతున్న విద్యార్థులు ఈ నెల 28 నుం చి మే 22లోగా ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు.ఓసీ,బీసీ, ఈడబ్ల్యూఎస్ విద్యార్థులు రూ.200, ఎస్సీ, ఎస్టీ విద్యార్థులు రూ.150 ఫీజును నెట్‌బ్యాంకింగ్, క్రెడిట్, డెబిట్ కార్డులు ఉపయోగించి చెల్లించి, అనంతరం ఏపీఎంఎస్. ఏపీసీఎఫ్ఎస్ఎస్.ఇన్ లేదా సీఎస్ఈ.ఏపీ.జీఓవి.ఇన్‌లో దరఖాస్తు చేసుకోవాలని వివరించారు.ఆన్‌లైన్ దరఖాస్తు కాపీని ప్రింట్ తీసి పాఠశాలకు అందజేయాలని సూచించారు. పదోతరగతి పబ్లిక్ పరీక్షల్లో సాధించిన మార్కులు, రూల్ ఆఫ్ రిజర్వేషన్ ప్రకారం సీట్లు కేటాయిస్తామని తెలిపారు. మరిన్ని వివరాలకు పనివేళల్లో పాఠశాలలో సంప్రదించాలని సూచించారు.

### పాఠకుల ఇంటి వద్దకే పుస్తకాలు



విద్యార్థినిలకు పుస్తకాలు అందజేస్తున్న ఆశయ రమణ

చీపురుపల్లి: ప్రతి ఒక్కరికీ పుస్తక పఠనం అలవాటు చేయాలనే లక్ష్యంతో మొబైల్ లైబ్రరీని నిర్వహిస్తున్నామని, పాఠకుల విజ్ఞప్తి మేరకు ఇంటి వద్దకే తీసుకెళ్లి పుస్తకాలు పంపిణీ చేస్తామని ఆశయ యూత్ అసోసియేషన్ అధ్యక్షుడు రెడ్డి రమణ చెప్పారు. పట్టణంలోని ప్రభుత్వ ఆదర్శ డిగ్రీ కళాశాల ఆవరణలోని వసతి గృహం విద్యార్థినులకు ఆదివారం ఆయన పుస్తకాలు అందజేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ అందరిచేతుల్లో స్మార్ట్ ఫోన్ ఉండడంతో పుస్తక పఠనానికి దూరమవుతున్నారని, విద్యార్థులు, యువతలో మేథా శక్తి తగ్గిపోతోందన్నారు. అందుకే మొబైల్ లైబ్రరీ ద్వారా పుస్తకపఠనాన్ని అలవాటు చేయడమే లక్ష్యంగా తమ సంస్థ పని చేస్తోందన్నారు. 30 రోజులు పాటు వారి దగ్గరే పుస్తకాలు ఉంచి తరువాత తీసుకుని మరికొందరికి ఇస్తున్నట్లు చెప్పారు.

# ప్రజల ముంగిటకే ప్రభుత్వం



వసి గ్రామంలో ప్రచారం చేస్తున్న ఎమ్మెల్యే కడుబండి శ్రీనివాసరావు, నాయకులు

- సీఎం జగన్ పాలనలో ప్రతి ఇంటికీ మేలు జరిగింది
- మంచిపాలన అందిస్తున్న సీఎం జగన్‌కు మద్దతివ్వండి
- ఎన్నికల ప్రచారంలో ఎమ్మెల్యే కడుబండి శ్రీనివాసరావు

శృంగవరపుకోట: ముఖ్యమంత్రి వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డి ఏర్పాటు చేసిన గ్రామ సచివాలయ వ్యవస్థతో ప్రభుత్వ సేవలు ప్రజల ముంగిటకు చేరాయని ఎమ్మెల్యే కడుబండి శ్రీనివాసరావు అన్నారు. ఆదివారం రాత్రి మండ లంలోని తిమిడి, వేచలపూడి, వసి గ్రామాల్లో ఆయన ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈసందర్భంగా మాట్లాడుతూ సంక్షేమం, అభివృద్ధి రెండు కళ్లుగా భావించి సీఎం జగన్ ఈ అయిదేళ్ల పరిపాలన సాగించారని అన్నారు. అవినీతి, లంచాలకు తావు లేకుండా మచ్చలేని పాలన అందించిన జగనన్నకు అంతా మద్దతుగా నిలవాలని కోరారు. ప్రతి నెలా ఒకటో తేదీన ఉదయాన్నే వలంటీర్లు ఇంటికొచ్చి పింఛన్లు అందిస్తున్నారని, సచివాలయాల ద్వారా పార్టీల కతీతంగా అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందించామని చెప్పారు. అమ్మవడి, గోరుముద్ద, చేయూత, ఆసరా సున్నా వడ్డీ రుణాలు, డ్వాక్రా రుణమాఫీ, రైతు భరోసా, విద్యాదీవెన తదితర పథకాల ద్వారా లబ్ధి పొందని కుటుంబమే లేదని అన్నారు. పేదల సంక్షేమం కోసం కృషి చేస్తున్న ఒక్క జగన్‌ను ఓడించడానికి మూడు పార్టీలు



వేచలపూడిలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే శ్రీనివాసరావు

కుమ్మక్కై, కుటిల రాజకీయాలు చేస్తున్నారన్నారు. జగనన్నను మరోమారు ము ఖ్యమంత్రిని చేసేందుకు ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి ఎమ్మెల్యేగా తనను, విశాఖపట్నం ఎంపీగా బొత్స ఝాన్సీలక్ష్మిని గెలిపించాలని కోరారు.

**సిగ్గు లేని నేతల నిగ్గు తేల్చండి....**

పార్టీ వద్దంట..పార్టీ వల్ల పొందిన పదవులు అధికారం, హోదా మాత్రం కావాలట. వైఎస్సార్ సీపీ నుంచి పదవులు పొంది మరో పార్టీకి ఓటేయ్యమని అడిగేందుకు వస్తున్న సిగ్గులేని నేతలని నిగ్గదీయాలని ప్రజలను ఎమ్మెల్యే కడుబండి శ్రీనివాసరావు కోరారు. జగన్ ఫోటో చూపించి, అధికారం హోదా, పదవులు అందుకుని, అనుభ విస్తూ, పదవులకు రాజీనామా చేయకుండా తెలుగుదేశం పార్టీలో చేరి, కండువాలు కప్పుకుని సిగ్గులేకుండా చంద్రబాబుకు ఓటేయ్యమని అడుగుతున్నారని, అటువంటి సిగ్గుమాలిన రాజకీయాలను కడిగేయండని, మరోమారు వాళ్లని నమ్మి మోసపోకండని ప్రజలకు హితవు పలికారు. దమ్ముండి, నిఖార్సయిన రాజకీయాలు చేయదలిస్తే వైఎస్సార్ సీపీలో జగనన్న దయతో వచ్చిన పదవులను వదిలేసి ప్రజల్లోకి వెళ్లి ఓట్లు అడగాలన్నారు. ప్రచారంలో స్టేట్‌ఫోక్ అకాడమీ డైరెక్టర్ వి.రాంబాబు, జెడ్పీటీసీ ఎం.వెంకటలక్ష్మి, వైస్ ఎంపీపీ పి.వి.రమణ, మండల వైఎస్సార్‌సీపీ అధ్యక్షుడు మోపాడ కుమార్, ఎస్.కోట పట్టణ పార్టీ అధ్యక్షుడు షేక్ రెహ్మాన్, స్థానిక ఎంపీటీసీ ధర్మారావు, వసి సర్పంచ్ ఒబ్బిన పార్వతి, పోతనాపల్లి సర్పంచ్ కె.వెంకటరావు, సీతారాంపురం ఎంపీటీసీ సన్యాసప్పడు, గోపాలపల్లి వైస్ సర్పంచ్ గణేష్, జేసీఎస్ ఇన్‌చార్జి వి.సతీష్, నాయకులు పిల్లా రమణ, అప్పలనాయుడు, పాపల కృష్ణ, ఒబ్బిన బంగారు నాయుడు, బత్తిన కృష్ణ, డి.పార్వతి, బీల వెంకటరావు, టి.రమణ,మజ్జి శేఖర్, ఎలమంచిలి అప్పారావు, ఎస్.గణేష్ అప్పలసత్యం, మోపాడ కోటి, పి.గణేష్, ఎం.వెంకటేష్, వేచలపూడి రాము నాయుడు, రాము, హెచ్.శంకర్ తదితరులు పాల్గొన్నారు.

# కరుణించు.. కనకమహాలక్ష్మి

- ఘనంగా అమ్మవారి మారు జాతర
- అమ్మవారికి ప్రత్యేక పూజలు, అభిషేకాలు



పూజలందుకుంటున్న కనకమహాలక్ష్మి అమ్మవారు



రావి చెట్టు వద్ద పూజలు చేస్తున్న భక్తులు



అమ్మవారి దర్శనానికి క్యూలో ఉన్న భక్తులు



అన్నప్రసాదం స్వీకరిస్తున్న భక్తులు

చీపురుపల్లి: పట్టణంలో కనకమహాలక్ష్మి అమ్మవారి మారు జాతర ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఏటా అమ్మవారి జాతర ముగిసిన తర్వాత ఆదివారం మారు జాతర నిర్వహించడం ఆనవాయితీగా వస్తోంది. తెల్లవారు జామున 4 గంటల నుంచే అమ్మవారికి ప్రత్యేక పూజలు, అభిషేకాలు చేశారు. అనంతరం భక్తులను దర్శనాలకు అనుమతించారు. తెల్లవారు జామున 4 గంటల నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు అమ్మవారిని దర్శించుకునేందుకు వచ్చే భక్తులతో క్యూలైన్లు నిండిపోయాయి. భక్తులు అమ్మవారికి చీరలు, పసుపు, కుంకుమ సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు. దేవస్థానం ప్రాంగణంలో ఉన్న రావి చెట్టు వద్ద మహిళలు పూజలు చేసి, కొబ్బరి కాయలు కొట్టారు. ఆలయం వద్ద దేవస్థానం కమిటీ నేతృత్వంలో మధ్యాహ్నం అన్నదానం చేశారు. వైఎస్సార్‌సీపీ నాయకులు ఇప్పిలి అనంతం, వలిరెడ్డి శ్రీనివాసనాయుడు, ఆలయ కమిటీ చైర్మన్ ఇప్పిలి సూర్యప్రకాష్, వైస్ చైర్మన్ సూరు కుమార్, సభ్యులు వంకల కృష్ణ, కంది శ్రీరాములు, ఎ.రవి తదితరులు పాల్గొన్నారు.

### ఘనంగా అమ్మవార్ల తీర్థం



లక్కవరపుకోట: జమ్మాదేవిపేటలో ఎర్నమ్మ తల్లిని దర్శించుకుంటున్న భక్తులు



వేపాడ: సోంపురంలో బండ్ల వేషాల ప్రదర్శన



చీపురుపల్లి: మెట్టపల్లిలో గొల్లపేరంటాల అమ్మవారిని దర్శించుకుంటున్న వైఎస్సార్‌సీపీ నాయకులు

లక్కవరపుకోట: మండంలోని జమ్మాదేవిపేట గ్రామంలో ఎర్నమ్మతల్లి తీర్థం ఆదివారం ఘనంగా నిర్వహించారు. అమ్మవారిని ఉదయం నుంచే గ్రామస్తులు దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు. తీర్థం సందర్భంగా జిల్లా స్థాయి ఎడ్లు బళ్ల పరుగు పందెం పోటీలు నిర్వహించారు. పోటీల్లో విజేతలకు నిర్వాహకులు బోజింకి ఎర్నాయుడు, కిరణ్ కుమార్, వరహాలుబాబు నగదు బహుమతులు అందజేశారు.

**ముత్యాలమ్మకు ప్రత్యేక పూజలు**

వేపాడ: మండలంలోని సోంపురంలో మూడు రోజుల పాటు నిర్వహించనున్న గ్రామదేవత ముత్యాలమ్మ తీర్థం ఆదివారం ఘనంగా ప్రారంభమైంది. అమ్మవారికి గ్రామస్తులు ప్రత్యేక పూజలు చేశారు. పసుపు, కుంకుమ, చీరలు సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు. తీర్థం సందర్భంగా ఏర్పాటు చేసిన బండ్ల వేషాల ప్రదర్శన, సాంస్కృతిక కార్యక్ర మాలు ఆకట్టుకున్నాయి. సోమవారం సాయంత్రం గుర్రాల పరుగు ప్రదర్శన, మంగళవారం ఎడ్ల పరు గు ప్రదర్శన నిర్వహించనున్నట్లు కమిటీ సభ్యులు తెలిపారు.

**ముగిసిన గొల్లపేరంటాలమ్మ జాతర**

చీపురుపల్లి: మండలంలోని మెట్టపల్లి గ్రామంలో మూడు రోజుల పాటు నిర్వహించిన గొల్లపేరంటాల అమ్మవారి జాతర ఆదివారంతో ముగిసింది. అధిక సంఖ్యలో భక్తులు తరలివచ్చి అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు. వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షుడు ఇప్పిలి అనంతం, పార్టీ జిల్లా కార్యదర్శి వలిరెడ్డి శ్రీనివాసనాయుడు, నాయకులు ఎల్.ప్రభాత్ తదితరులు అమ్మవారిని దర్శించుకున్నారు. ఆలయ కమిటీ చైర్మన్, ఎంపీటీసీ మీసాల ఈశ్వరరావు, పీఏసీఎస్ అధ్యక్షుడు చందక గురునాయుడు తదితరులు జాతరలో భక్తులకు ఇబ్బందులు తలెత్తకుండా ఏర్పాట్లను పర్యవేక్షించారు.

### అవగాహన ర్యాలీ

విజయనగరం: త్వరలో జరగనున్న సార్వత్రిక ఎన్నికలలో ప్రతిఒక్కరూ ఓటుహక్కు వినియోగించుకోవాలని కార్పొరేషన్ అసిస్టెంట్ కమిషనర్ చిన్ని తిరుమలరావు పిలుపునిచ్చారు. ఓటుహక్కు విశిష్టతను వివరిస్తూ నగర శివారులో గల విజ్జి స్టేడియంలో ఆదివారం ర్యాలీ నిర్వహించారు. అనంతరం మానవహారంగా ఏర్పడి ఓటు ప్రాధాన్యాన్ని వివరించారు.

# ప్రశాంత ఎన్నికలకు సహకరించండి



బొండపల్లి: ప్రజలతో మాట్లాడుతున్న ఎస్‌ఐ లక్ష్మణరావు



గంట్యాడ: కార్యక్రమంలో మాట్లాడుతున్న ఎస్‌ఐ సురేంద్ర నాయుడు

బొండపల్లి: సార్వత్రిక ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో నిర్వహణకు ప్రజలంతా సహకరించాలని, ప్రతి ఒక్కరూ ఎన్నికలు నిబంధనలు పాటించాలని ఎస్‌ఐ కె.లక్ష్మణరావు కోరారు. మండల కేంద్రం బొండపల్లిలోని బజారు సెంటర్‌లో ప్రజలకు ఆదివారం రాత్రి ఆయన అవగాహన కల్పించారు. ఈసందర్భంగా మాట్లాడుతూ అనుమతులు లేకుండా రాజకీయ పార్టీల జెండాలను ఇళ్లపై కట్టకూడదని, ర్యాలీలు,సమావేశాలు నిర్వహించకూడదన్నారు. రాజకీయ పార్టీల ఫ్లెక్సీలు, బ్యానర్లు ఎక్కడా ఉండకూడదన్నారు. ప్రతి ఒక్కరూ స్వేచ్ఛగా ఓటు హక్కును వినియోగించుకోవాలని సూచించారు. ఆయన వెంట పోలీస్ సిబ్బంది ఉన్నారు.

**తాటిపూడిలో..**

గంట్యాడ: సార్వత్రిక ఎన్నికలు ప్రశాంతంగా జరిగేలా ప్రజలందరూ సహకరించాలని ఎస్సై సురేంద్ర నాయుడు కోరారు. మండలంలోని తాటిపూడిలో ఆదివారం నిర్వహించిన సదస్సులో ఆయన మాట్లాడుతూ.. ఎన్నికల సమయంలో ఎటువంటి గొడవలు, కొట్లాటలు జరగకుండా చూడాలన్నారు. ప్రతి ఒక్కరూ స్వేచ్ఛగా ఓటు వేయాలని కోరారు.

# 'కోట'లో మహిళలే నిర్ణేతలు

- ఎస్.కోట నియోజకవర్గంలో ఓటర్లు 2,20,309
- మహిళా ఓటర్లు 1,13,117



శృంగవరపుకోట: జిల్లాలో రాజకీయంగా ప్రాధాన్యం ఉన్న నియోజకవర్గం ఎస్.కోట. భౌగోళికంగా విజయనగరం జిల్లాలో ఉన్న ఎస్.కోటకు రాజకీయంగా విశాఖపట్నం లోక్‌సభ నియోజకవర్గంలోనూ ప్రాతినిధ్యం ఉంది. నియోజక వర్గంలో ఎస్.కోట, వేపాడ, జామి, ఎల్.కోట, కొత్తవలస మండలాలు ఉండగా, జామి మండలం ఎస్.కోట, గజపతినగరం నియోజకవర్గాల్లో ఉండడంతో ఇద్దరు ఎంపీలు, ఇద్దరు ఎమ్మెల్యేలు ప్రాతినిధ్యం వహిస్తున్నారు. నియోజకవర్గంలో ఏలికలను నిర్ణయించేది మహిళలే. 2014లో ఈనియోజకవర్గంలో ఓటర్లు 2,02,263 మంది ఉండే వారు. వీరిలో పురుష ఓటర్లు 99,275 మంది కాగా, మహిళా ఓటర్లు 1,02,983 మంది. నాటి ఎన్నికల్లో 83,016 మంది పురుషులు ఓటు హక్కు వినియోగించుకోగా.. 87,338 మంది మహిళలు ఓటు వేశారు. 2019 నాటి ఎన్నికల్లో ఓటర్ల సంఖ్య 2,12,623కి పెరిగింది. వీరిలో పురుష ఓటర్లు 1,04,125 మంది ఉంటే 89,284 మంది మాత్రమే ఓటు హక్కు వినియోగించు కు న్నారు. 1,08,492 మహిళా ఓటర్లలో 93,177 మంది తమ ఓటు వినియో గించుకున్నారు. 2014నాటి ఎన్నికల్లో పురుషుల కంటే 3,708 మంది మహిళలు అధికంగా ఓటు వేశారు. 2019 నాటి ఎన్నికల్లో పురుషుల కంటే 3,893 ఎక్కువ మంది మహిళలు ఓటు హక్కు వినియోగించుకున్నారు. ప్రస్తుత ఎన్నికల్లో ఓటర్ల సంఖ్య 2,20,309 కాగా వీరిలో 1,13,117మంది మహిళలు ఉన్నారు. మహిళల ఆదరణ పొందిన పార్టీనే విజయం వరించడం తథ్యం. గత మూడు ధపాల ఎన్నికల్లో ప్రతిసారి మహిళా ఓటర్లే కీలక పాత్ర పోషిస్తున్నారు.

**అతివలు ఆదరిస్తే అందలమే...**

1999 నాటి ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ అభ్యర్థిగా పోటీచేసిన శోభా హైమావతికి నాటికి నియోజకవర్గంతో ఏ పరిచయం లేకున్నా మహిళల నమ్మకాన్ని సాధించడంతో సునాయసంగా గెలుపు సాధించారు. తర్వాత 2004లో దివంగత ముఖ్యమంత్రి వైఎస్.రాజశేఖరరెడ్డి నమ్మిన మగువలు స్థానికేతరుడు అయిన కుంభా రవిబాబును ఎమ్మెల్యేను చేశారు. తర్వాత వరుసగా 2009, 2014ల్లో మీ ఇంటి ఆడబిడ్డను అంటూ చెప్పిన కోళ్ల వారి కోడలు లలితకుమారిని గెలిపించారు. 2019 నాటి ఎన్నికల్లో మహిళలు తమ సోదరునిగా జగనన్నను నమ్మడంతో కడుబండిని గెలిపించారు. ఈ ధపాఎన్నికల్లోనూ ఇదే విధానం పునరావృతం కావడం ఖాయంగా కనిపిస్తోంది.

# సంక్షేమ ప్రభుత్వానికి మద్దతు ఇవ్వండి



రెల్లికాలనీలో మహిళలతో మాట్లాడుతున్న ఎంపీ బెల్లాన చంద్రశేఖర్

చీపురుపల్లి: చరిత్రలో ఎన్నడూ లేని విధంగా అభివృద్ధి, సంక్షేమం చేసిన ముఖ్యమంత్రి వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డిని ఆశీర్వదించాలని ఎంపీ బెల్లాన చంద్రశేఖర్ ప్రజలను కోరారు. పట్టణంలోని కొత్త అగ్రహారం, రెల్లికాలనీల్లో ఆదివారం ఆయన పలువురిని కలిసి రానున్న ఎన్నికల్లో వైఎస్సార్‌సీపీ ప్రభుత్వానికి మద్దతు ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. దేశంలో ఏ రాష్ట్రంలో అమలు కానన్ని పథకాలను అమలు చేయడమే కాకుండా పార్టీలకతీతంగా అర్హులందరికీ అందించిన ఘనత సీఎం జగన్‌మోహన్‌రెడ్డికే దక్కుతుందన్నారు. జగన్ మళ్లీ సీఎం అయితేనే సంక్షేమ పథకాలు మరింతగా పేదలకు అందుతాయని, అందుకే ఎమ్మెల్యేగా మంత్రి బొత్స సత్యనారాయణను, ఎంపీగా తనకు ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని కోరారు. నాయకులు బెల్లాన వంశీకృష్ణ, ఇప్పిలి తిరుమల, మజ్జి శంకర్, బలగ రమేష్, ముజీబ్ మహ్మద్, మహంతి లక్ష్మణ, మీసాల బాలు, మల్లెంపూడి శ్రీను, ముల్లు పైడిరాజు తదితరులు పాల్గొన్నారు.

# ఎన్నికల నిబంధనలు పాటించాలి

మెరకముడిదాం: సార్వత్రిక ఎన్నికల కోడ్ అమలులో ఉందని, ప్రతి ఒక్కరూ నిబంధనలు పాటించాలని తహసీల్దార్ వై.వి.పద్మావతి ఆదివారం ఓ ప్రకటనలో సూచించారు. ఎన్నికల నిబంధనల ప్రకారం రాజకీయ నాయకులు, అధికారులు, ప్రభుత్వ ఉద్యోగులు నడుచుకోవాలని, నిబంధనలు అతిక్రమిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. గ్రామాల్లో ఇంకా రాజకీయ పార్టీలకు సంబంధించిన ఫ్లెక్సీలు ఉంటే వీఆర్‌ఓలు వెంటనే వాటిని తొలగించాలని ఆదేశించారు. ప్రజలంతా సహకరించాలని కోరారు.

**నిరంతర పర్యవేక్షణ**

బొండపల్లి: సార్వత్రిక ఎన్నికల కోడ్‌ను రాజకీయ పార్టీలతో పాటు ప్రజలు కూడా పక్కాగా పాటించాలని, గ్రామస్థాయి అధికారులు నిరంతరం గ్రామాల్లో పర్యవేక్షిస్తుండా లని ఎంపీడీఓ ఎస్.హరిహరరావు అన్నారు. మండలంలోని కిండాం అగ్రహారం గ్రామంలో ఆదివారం ఆయన పర్యటించారు. గ్రామంలో ఎన్నికల కోడ్ అమలవుతున్నదీ లేనిదీ క్షేత్రస్థాయిలో పరిశీలించారు. సచివాలయ ఉద్యోగులు అంతా అప్రమత్తంగా ఉంటూ ఎన్నికల కోడ్ ఉల్లంఘనలపై దృష్టి సారించాలని సూచించారు. ఎంపీడీఓ కార్యాలయ సూపరింటెండెంట్ డి.వెంకటరమణ, సచివాలయం ఉద్యోగులు ఉన్నారు.

# క్షయ రహిత సమాజ నిర్మాణానికి కృషి



కొత్తవలస: ర్యాలీ నిర్వహిస్తున్న వియ్యంపేట పీహెచ్‌సీ వైద్య సిబ్బంది



గజపతినగరం: అవగాహన కల్పిస్తున్న ఏరియా ఆస్పత్రి సూపరింటెండెంట్ డాక్టర్ జగదీష్

కొత్తవలస: క్షయ రహిత సమాజ నిర్మాణానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని మండలంలోని వియ్యంపేట పీహెచ్‌సీ వైద్యాధికారి గోపాలకృష్ణ అన్నారు. ప్రపంచ క్షయవ్యాధి దినం సందర్భంగా వియ్యంపేటలో ఆదివారం ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా వైద్యాధికారి మాట్లాడుతూ రెండు వారాలకు మించి దగ్గు, జ్వరం, బరువు తగ్గడం, ఆకలి మందగించడం, కఫం ద్వారా రక్తపు జీరలు పడడం వంటి లక్షణాలు ఉంటే క్షయవ్యాధిగా అనుమానించవచ్చన్నారు. ఈ లక్షణాలు ఉన్నవారు సమీపంలోని పీహెచ్‌సీల్లో పరీక్షలు చేయించుకోవాలని సూచించారు. క్షయ వ్యాధిగ్రస్తులు దగ్గేటప్పుడు, తుమ్మేటప్పుడు వెలువడే తుంపర్ల ద్వారా వ్యాధి ఒకరి నుంచి మరొకరికి వ్యాప్తి చెందుతుందన్నారు. వ్యాధిగ్రస్తులకు ప్రభుత్వ ఆస్పత్రుల్లో ఉచితంగా పరీక్షలు చేసి, మందులు అందజేస్తున్నారని, మందులు వాడుతూ, వైద్యుల సలహాలను పాటిస్తే వ్యాధి నుంచి తొందరగా కోలుకోవచ్చని చెప్పారు.కార్యక్రమంలో వైద్య సిబ్బంది సత్యారావు, బి.శ్రీనివాసరావు,వరలక్ష్మి పాల్గొన్నారు.

**అవగాహన**

గజపతినగరం: క్షయ అంటు వ్యాధిని, ఈ వ్యాధిపై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని స్థానిక ఏరియా ఆస్పత్రి సూపరింటెం డెంట్ డాక్టర్ జగదీష్ అన్నారు. ప్రపంచ క్షయవ్యాధి దినం సందర్భంగా ఆస్పత్రిలో ఆదివారం అవగాహన కల్పించారు. క్షయవ్యాధి రెండు వారాలకు మించి దగ్గు, రక్తపు జీరలతో కూడిన కఫం పడడం, బరువు తగ్గడం, ఆకలి మందగించడం వంటివి క్షయ లక్షణాలని చెప్పారు. ఈ లక్షణాలు ఉన్నవారు ప్రభుత్వ ఆస్పత్రిలో పరీక్ష చేయించుకోవాలని సూచించారు. అనంతరం ర్యాలీ చేశారు. ఆస్పత్రి సిబ్బంది పాల్గొన్నారు.

# షిర్డీసాయి ధ్యానమందిరం ప్రారంభం



సాయిబాబాను దర్శించుకుని వస్తున్న ఎమ్మెల్యే శ్రీనివాసరావు, తదితరులు

కొత్తవలస: మండలంలోని కంటకాపల్లి గ్రామంలో షిర్డీసాయి సంస్థాన్ చారిటబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో నిర్మించిన షిర్డీసాయినాథ ఆధ్యాత్మిక ధ్యాన్య మందిరాన్ని ట్రస్టు ప్రతినిధులు ఆదివారం ఘనంగా ప్రారంభించారు. ట్రస్టు ప్రతినిధులు,గ్రామ పెద్దలు మేకా వెంకటసత్యనారాయణ, మదినా అప్పల రమణ ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహిచారు. షిర్డీసాయి బాబాను ఎమ్మెల్యే కడుబండి శ్రీనివాసరావు, రాష్ట్ర వెలమ కార్పొరేషన్ చైర్మన్ నెక్కల నాయుడుబాబు, ఎంపీపీ ఎన్.గోపమ్మ, పీఏసీఎస్ అధ్యక్షుడు గొరపల్లి శివ, సర్పంచ్ మదిన లక్ష్మి, వివిధ గ్రామాల సర్పంచ్‌లు దర్శించుకున్నారు.



